## కింకర్తవ్యం..



మానవ వనరుల కొరతను అధిగమించడానికి.. సాంకేతిక పరిజ్ఞానం వైపు వేగంగా అడుగులేయాలి. ఈ తరహా నిర్మాణాల్ని చేపట్టేవారికి ప్రభుత్వం పన్ను రాయితీలను కల్పించాలి. మనదేశంలో తలసరి ఉక్కు వినియోగాన్ని తీసుకుంటే.. సుమారు 40 కిలోలు ఉంటుంది. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు 150 నుంచి 200 కిలోల దాకా ఉంటుందని చెప్పొచ్చు. ఉక్కు నిర్మాణాల్ని కడితే మేస్త్రీలు, కార్పెంటర్లు, బార్ బెండర్లు తదితరుల మీద ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. కేంద్రం, ఉక్కు తయారీ సంస్థలు, నిపుణులు కలిసి.. ఈ తరహా నిర్మాణాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవశ్యకత ఉంది.

* సివిల్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కళాశాలల్లో సీట్లను పెంచాలి. రాష్ట్రంలోని 750 ఇంజినీరింగ్ కళాశాలల్లో.. కేవలం 175 కాలేజీల్లోనే సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఉంది. ఇది కాకుండా, రాష్ట్రంలో జేఎన్‌టీయూ మాత్రమే ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కోర్సును అందిస్తోంది. కేవలం 80 పాలిటెక్నిక్ కళాశాలలే.. డిప్లొమా కోర్సుల్ని అందిస్తున్నాయి. వీటి సంఖ్యను రెట్టింపు చేయాలి. భవన నిర్మాణ కార్మికుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి.

*- వీవీ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పెన్నార్ ఇండస్ట్రీస్*